స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

సామాజిక న్యాయ తెలంగాణ కోసం ఉద్యమం

- బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం
- కల్వకుంట్ల కవిత
- బడ్జెట్ సమావేశాల లోపు బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి.. లేకపోతే 'ఛలో ఢిల్లీ'

2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 79 | శుక్రవారం, 7 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 79 | FRIDAY, AUGUST 7, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |





తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఆ మహనీయుడి సేవలను స్మరిస్తూ నివాళులర్పించారు.

## జయశంకర్ ఆశయాల సాధనకు

# కట్టుబడి ఉన్నాం

- గద్దర్ స్ఫూర్తి చిరస్మరణీయం
- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన నివాళి
- అన్ని రోడ్ నెట్‌వర్క్‌లను ఒకే సిస్టమ్‌లోకి తీసుకురావాలి
- ఔటర్ రింగ్ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..
- ఓఆర్‌ఆర్ నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- ప్రభుత్వం సేకరించిన భూములకు మాత్రమే టీడీఆర్ చేయాలి
- రేడియల్ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశం
- ల్యాండ్ పూలింగ్‌లో మధ్యవర్తుల జోక్యాన్ని సహించవద్దని సూచన
- హెచ్ఎండీఏ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత బలం అందించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ప్రజాకవి గద్దర్ పాటలు తెలంగాణ ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని నింపి ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజాకవి గద్దర్ వర్ధంతి సందర్భంగా గురువారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన వారి చిత్రపటాలకు ముఖ్యమంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో సిద్ధాంతకర్తగా ఆయన పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజాకవి గద్దర్‌ను స్మరించుకుంటూ, ఆయన ఆటా–పాట తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగతా 2లో..

# అభివృద్ధి, విద్య, వైద్యానికి పెద్దపీట

- సమగ్ర అగ్రిగేటర్ పాలసీకి ప్రభుత్వం కసరత్తు
- హుస్నాబాద్‌లో రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం..
- సిద్దిపేట ఆస్పత్రికి రూ.5.49 కోట్ల వైద్య పరికరాలకు ఆమోదం: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య):

రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రవాణా, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, సాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, హైదరాబాద్‌లో సమగ్ర తెలంగాణ మోటార్ వాహన అగ్రిగేటర్ పాలసీ రూపకల్పనపై కీలక ప్రకటన చేశారు. యాప్ ఆధారిత క్యాబ్, అగ్రిగేటర్ సేవలను మరింత సురక్షితంగా, పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సమగ్ర అగ్రిగేటర్ పాలసీని రూపొందిస్తోందని మంత్రి తెలిపారు. ప్రయాణికుల భద్రత, డ్రైవర్ల సంక్షేమం, మహిళల రక్షణ, వాహనాల ఫిట్‌నెస్, డిజిటల్ మానిటరింగ్, ఛార్జీల పారదర్శకత, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహం వంటి అంశాలకు పాలసీలో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. హుస్నాబాద్ మిగతా 2లో..

## 20 నెలల్లో 150 జీసీసీలు

# 1.5 లక్షల ఉద్యోగాలు

- జేఎల్ఎల్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం



హైదరాబాద్, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో పరిశ్రమలు, సమాచార సాంకేతిక రంగం వేగంగా విస్తరిస్తోందని, గత 20 నెలల్లో రాష్ట్రంలో ఏర్పాటైన 150 గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ల (జీసీసీలు) ద్వారా 1.5 లక్షల మందికి ఉపాధి లభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో జేఎల్ఎల్ సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి, హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా మిగతా 2లో..

## సింగరేణి చరిత్రలో

# మరో మైలురాయి

- నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక
- జైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
- బొగ్గు రాకపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆనందం



మంచిర్యాల, (వార్త వేదిక సూర్య):

సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ'10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని మిగతా 2లో..



## కొత్త రేషన్ కార్డులకు ముహూర్తం ఖరారు

- ఆగస్టు 15 నుంచి పంపిణీ: మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి కొత్త తెల్లరేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు మిగతా 2లో..



## జొన్న రైతుల ఖాతాల్లో రూ.994 కోట్లు

- ఆయిల్ పామ్ విస్తరణకు వేగం
- మరో 10 జిల్లాల్లో ఎరువుల డిజిటల్ విక్రయ విధానం అమలు
- హ్యాండ్లూమ్ హ్యాకథాన్ జాతీయ విజేతకు మంత్రి తుమ్మల సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):

రైతులకు గిట్టుబాటు ధర, పారదర్శక సేవలు, ఆధునిక వ్యవసాయ విధానాల అమలే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత & జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం సచివాలయంలో శాఖల మిగతా 2లో..

# ఏపీ కేబినేట్ కీలక నిర్ణయాలు

- దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024ల ఉపసంహరణ
- యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం
- రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు
- కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు
- అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపు
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):

పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్ '2026, ఏపీ పీపీపీ పాలసీ'2026 ముసాయిదాకు మంత్రివర్గం మిగతా 2లో..

# గోదావరి ప్రాజెక్టులకు సమాధి

- ఏపీ డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్ఎంబీ
- తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు
- జయశంకర్ ఆరాటం.. కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ సాకారం
- జయశంకర్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నివాళి



సిద్దిపేట, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు. గోదావరిలో 380 టిఎంసిల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తుచేసిన హరీశ్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆరఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా, ఆనాడు మిగతా 2లో..

www.vaarthavedikasurya.com వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 79 శుక్రవారం 7 ఆగస్టు, 2026

# సామాజిక న్యాయ తెలంగాణ కోసం ఉద్యమం

- బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం
- కల్వకుంట్ల కవిత
- బడ్జెట్ సమావేశాల లోపు బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి.. లేకపోతే 'ఛలో ఢిల్లీ'
- సామాజిక న్యాయ సంకల్ప సభలో పలు తీర్మానాలు

హైదరాబాద్, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):

సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేస్తున్నట్లు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన **'సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ'లో ఆమె మాట్లాడుతూ, సమాజంలోని అట్టడుగు వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసిన కవిత, బీసీ రిజర్వేషన్ బిల్లును వచ్చే బడ్జెట్ సమావేశాల లోపు కేంద్రం ఆమోదించాలని కోరారు. లేనిపక్షంలో వెయ్యి కార్లతో 'ఛలో ఢిల్లీ' కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. బీసీల కోసం తాను మాట్లాడితే అగ్రకులంలో పుట్టిన వ్యక్తినని విమర్శలు వస్తాయని, అయితే తన పుట్టుక తన చేతిలో లేకపోయినా, ఎవరి కోసం పోరాడాలో నిర్ణయించుకోవడం తన చేతిలోనే ఉందని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న సామాజిక తెలంగాణను సాకారం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్న కవిత, తెలంగాణ ఉద్యమం తర్వాత సామాజిక న్యాయం కోసం ఉద్యమం జరగాలని జయశంకర్ సూచించారని గుర్తు చేశారు. దేశంలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఆదివాసీలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, వికలాంగులకు పూర్తి స్థాయి న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. సభలో పలు తీర్మానాలు ఆమోదించారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు, మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న, ప్రొఫెసర్ జయశంకర్‌కు పద్మవిభూషణ్ అవార్డు, ట్యాంక్‌బండ్‌పై జయశంకర్ విగ్రహం ఏర్పాటు, ఎస్సీ–ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ఆదివాసీలకు అటవీ హక్కులు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ముస్లింలకు హక్కులతో కూడిన రిజర్వేషన్లు, సిక్కులు, క్రైస్తవులకు ఆర్థిక స్వావలంబన, ట్రాన్స్‌జెండర్లకు సంపూర్ణ హక్కులు, వికలాంగులకు పెన్షన్ల పెంపు వంటి అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో మాట తప్పిందని, బీసీ బిల్లును అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదని కవిత విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కలిసి బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయ ఉద్యమాన్ని సావిత్రిబాయి పూలే జయంతి వరకు గ్రామ గ్రామాన కొనసాగిస్తామని, వచ్చే ఏడాది ఆగస్టు 6న ఉద్యమ పురోగతిని సమీక్షిస్తామని ప్రకటించారు. సభ ముగింపులో పార్టీ శ్రేణులతో కలిసి సామాజిక న్యాయ తెలంగాణ సాధనకు కవిత ప్రతిజ్ఞ చేయించారు. ఇదిలా ఉండగా, #TRS4SocialJustice హ్యాష్‌ట్యాగ్‌తో కవిత ఎక్స్‌లో చేసిన పోస్ట్ దేశవ్యాప్తంగా ఇండియాలో నంబర్–1 ట్రెండింగ్‌లో నిలిచింది. సరూర్‌నగర్ సభలో సామాజిక న్యాయ సంకల్ప ప్రతిజ్ఞ చేయించిన వీడియోకు పెద్ద ఎత్తున స్పందన లభించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# జయశంకర్ ఆశయాల సాధనకు కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిపోతాయని ముఖ్యమంత్రి అన్నారు. తన పాటల ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని నింపడంతో పాటు అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం గళం విప్పిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయం లో గద్దర్ పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలిం చాయని, పాటను ప్రజా ఉద్యమానికి శక్తివంతమైన ఆయుధంగా మలిచిన అరుదైన ప్రజాకవి ఆయన అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## అన్ని రోడ్ నెట్‌వర్క్‌లను ఒకే సిస్టమ్‌లోకి తీసుకురావాలి: సీఎం

అన్ని రోడ్ నెట్‌వర్క్‌లను ఒకే సిస్టమ్‌లోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ, రుణాలు, రోడ్ల నిర్వహణను ఒకే సిస్టమ్‌లోకి తీసుకురావాలన్నారు. హెచ్ఎండీఏ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు ఒకే పరిధిలోకి రావాలన్న ఆయన, ఔటర్‌పై ఎక్కడపడితే అక్కడ వాహనాలను నిలపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఔటర్‌రింగ్ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా ఉన్నాడన్నారు. ఓఆర్ఆర్ నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం సేకరించిన భూములకు మాత్రమే టీడీఆర్ చేయాలని సూచించా రు. రేడియల్ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కొంగరకలాన్–ఫ్యూచర్‌సిటీ రేడియల్ రోడ్డు డిసెంబర్ 9లోపు పూర్తి చేయాల న్నారు. ల్యాండ్ పూలింగ్‌లో మధ్యవర్తుల జోక్యాన్ని సహించవద్దని సూచించారు.



# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దిశ బిల్లు'2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు'2024లను ఉపసంహరించి.. మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి విడియాకు వివరించారు. మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పాదచారుల భద్రత పాలసీ'2026, రెండు కొత్త ప్రైవేట్ యనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు, అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపునకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎలఅండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ'టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఎ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు జఆS హక్కులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం'2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి'ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ'డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ'2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణెలి కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మోతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సవికరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## కొత్త తెల్ల రేషన్ కార్డులకు ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల విదుగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున మొత్తం 119 నియోజకవర్గాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పారు.



# జొన్న రైతుల ఖాతాల్లో రూ.994 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, జొన్నల కొనుగోళ్లు, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఎరువుల పంపిణీ, హ్యాండ్లూమ్ రంగంపై కీలక నిర్ణయాలు ప్రకటించారు. యాసంగి 2025–26 సీజన్‌లో దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం కనీస మద్దతు ధరతో జొన్నలను కొనుగోలు చేసిందని మంత్రి తెలిపారు. 1,01,376 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.994 కోట్లను నేరుగా జమ చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో కొనుగోళ్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్స్ విధానాన్ని రాష్ట్రంలో మరో 10 జిల్లాలకు విస్తరించినట్లు తెలిపారు. ఆధార్ ఆధారిత ధృవీకరణ, రియల్‌టైమ్ నిల్వల సమాచారం, డిజిటల్ పర్యవేక్షణ ద్వారా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలను అరికట్టవచ్చని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించిన మంత్రి, రైతులకు అవసరమైన మొక్కలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, డ్రిప్ సౌకర్యాల ఏర్పాటు, సాంకేతిక మార్గదర్శకత్వం, పంట యాజమాన్యంపై రైతులకు నిరంతర సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్ హ్యాకథాన్–2026లో జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ విద్యార్థి వగ్గ శ్రీరామ్ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సన్మానించారు. నేతన్నల వెన్నునొప్పి వంటి సమస్యలను తగ్గించేలా " రూపొందించిన ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్ సిస్టమ్ " ఆవిష్కరణ హ్యాండ్లూమ్ రంగానికి ఉపయోగపడుతుందని ప్రశంసించారు. యువత వినూత్న ఆవిష్కరణలతో ముందుకు రావడం శుభపరిణామమని, అలాంటి ప్రతిభను ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

# అభివృద్ధి, విద్య, వైద్యానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలోని కోహెడ మార్కెట్ కమిటీలో రూ.1.61 కోట్లతో ఓపెన్ షెడ్, ఫ్లాట్‌ఫామ్, మీటింగ్ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి, గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణకు ఇప్పటికే రూ.250 కోట్లు విడుదల చేశామని, న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయని, రైతులు భూసేకరణకు సహకరిస్తే ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తామని తెలిపారు. టెండర్లు పూర్తయి పనులు ప్రారంభించని కాంట్రాక్టులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

కోహెడ మండలం తంగళ్లపల్లిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను మంత్రి పరిశీలించారు. 30 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ పాఠశాల వచ్చే విద్యా సంవత్సరంలోనే ప్రారంభమయ్యేలా పనులను మూడు షిఫ్టుల్లో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఆధునిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సాయంత్రం సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి, రూ.5.49 కోట్లతో అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలుకు కమిటీ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు వెంటనే పంపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అనవసరంగా సీ–సెక్షన్ ప్రసవాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మంత్రి ఆదేశించారు. ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్యాలియేటివ్ కేర్, పిల్లల ఆరోగ్య పరీక్షలు, కంటి, వినికిడి లోపాల గుర్తింపు కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించా రు. ఆస్పత్రిలో అత్యవసర వైద్య సేవలు, రోగుల ఆహారం, తాగునీరు, అంబులెన్స్ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ, సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా జిల్లా ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, వైద్యులు క్రమం తప్పకుండా విధులకు హాజరై సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు.




## సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ'10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ'10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క' సారక్క ప్రాజెక్ట్‌కు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులు కుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. Sఖాఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్‌రావు ఆరోపించారు. జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పూర్తిగా త్యాగం చేశారని, కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ పాల్గొనని, కనీసం 'జై తెలంగాణ' అని అనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. మొదట అజెండాలో లేదన్నారని, ఆ తర్వాత ఢిల్లీ విటింగ్‌లో చేర్చారని, సమావేశానికి హాజరు కామని చెప్పి వెళ్లి సంతకాలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ఎ'లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.

## 20 నెలల్లో 150 జీసీసీలు 1.5 లక్షల ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పె ట్టుబడులకు అనువైన ప్రాంతాలను గుర్తించే జేఎల్ఎల్ వంటి సంస్థ హైదరాబాద్‌ను ఎంచు కోవడం తెలంగాణ సామర్థ్యానికి నిదర్శనమ ని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యుత్తమ మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వన రులు, పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాల వల్ల జీసీసీల విస్తరణ వేగవంతమైం దన్నారు. రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు భవి ష్యత్ పెట్టుబడులకు బలమైన పునాదిగా నిలు స్తాయని చెప్పారు. 2024–26 మధ్య దేశవ్యా ప్తంగా జీసీసీల కార్యాలయ లీజింగ్‌లో హైద రాబాద్ 16 శా తం వాటా సాధించిందని, నగ రంలో జరిగిన మొత్తం కార్యా లయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42 శాతానికి చేరిందని మం త్రి వెల్లడించారు. జేఎల్ఎల్ కొత్త కేంద్రం ద్వారా వచ్చే రెండే ళ్లలో 1,600 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపా రు. అనంతరం రాజేంద్రనగర్ మైలార్‌దేవ్‌పల్లిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్–రంగా రెడ్డి–మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టా త్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రతి నియోజకవర్గంలో నిర్దేశిం చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, పార్టీ ఇన్‌చార్జులు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని ప్రభుత్వం అ మలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను పట్టభద్రులకు వివరించి కాంగ్రెస్‌కు మ ద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు.



రంగారెడ్డి



## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు తెలంగాణకు శాశ్వత స్ఫూర్తి: ఎంపీ ఈటల రాజేందర్, తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఏయూ) ఆడిటోరియంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి లోక్‌సభ సభ్యుడు ఈటల రాజేందర్ హాజరై, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అందించిన దార్శనికత, అచంచలమైన అంకితభావం చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య, సామాజిక న్యాయం, ప్రజాసేవ పట్ల ఆయన జీవితాంతం చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. తెలం గాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వై. శ్రీధర్, కొమరయ్య, శేఖర్ ముదిరాజ్, వెంకటేష్, సంతు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, బాబురావు, పవన్ సాయి, లంకల సాయి, వెంకటరెడ్డి, అమర్ రెడ్డి, వేణుగోపాల్, దయానంద్ రెడ్డి, రమేష్, విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షర విజేత రిపోర్టర్ చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు
### వృత్తి నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్ష

మహేశ్వరం : ఆగస్టు 6 వార్త వేదిక సూర్య



మహేశ్వరం మండల కేంద్రంలోని అక్షర విజేత సీనియర్ రిపోర్టర్ దానప్పగారి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు, రిపోర్టర్లు పాల్గొని చంద్రశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,సహచర పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం చంద్రశేఖర్‌ను శాలువాతో సత్కరించారు,పాత్రికేయ వృత్తిలో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ వృత్తి విలువలను కాపాడాలని సీనియర్ జర్నలిస్టులు ఆకాంక్షించారు, ప్రజలకు వాస్తవాలను నిష్పాక్షికంగా చేరవేయడంలో పాత్రికేయుల బాధ్యత కీలకమని పేర్కొన్న వారు, సమాజ ప్రయోజనాలే లక్ష్యంగా జర్నలిజంలో కొనసాగాలని సూచించారు, ఈ సందర్భంగా సహచర పాత్రికేయులు చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు , తడక నర్సింహా, బంటు వెంకట్, మిద్దింటి ప్రభాకర్, విజేందర్, నగేష్, దానప్పగారి కిరణ్, వత్తుల భాస్కర్, అయిల్ల నర్సింహా గౌడ్, రాజేశ్వరి, కృష్ణచారి, నర్సింహా, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఇందిరా పార్క్ ధర్నాకు ఎస్ఎఫ్ఐ భారీ ర్యాలీ

రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నాకు రాజేంద్రనగర్ మండలం నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు గురువారం బయలుదేరారు.ఎస్ఎఫ్ఐ రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు జాజాల తనిష్క్, మండల సహాయ కార్యదర్శి సంజయ్, మండల ఉపాధ్యక్షుడు అభినవ్ రేవన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నాలో పాల్గొనేందుకు తరలివెళ్లారు.

ఈ సందర్భంగా తనిష్క్, సంజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని ఆరోపిం చారు. స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్‌కు సంబంధించిన సుమారు రూ.10,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ రోజు రోజుకూ పెరుగుతోందని విమ ర్శించారు. ఎన్నికల సమయంలో స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేస్తామని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికడతామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను విస్మరించిం దనిఆరో పించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే విద్యాశాఖ ఉన్నప్పటికీ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్క రించకపోతే ముఖ్యమంత్రి నివాసాన్ని ముట్టడించే ఆందోళన చేపడతామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళి

### : మొయినాబాద్‌లో జయంతి వేడుకలు

మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 06 (వార్తా వేదిక సూర్య)





తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు కొంపల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ, సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకొని, రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాల ప్రజలను జాగృత పరిచి, స్వరాష్ట్ర ఆకాంక్షను రగిల్చిన ఆయన పద్ధతులు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

మొయినాబాద్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ప్రతినిధులు సైతం పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను మరింత ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులతో పాటు సామాజిక కార్యకర్తలు పాల్గొని నివాళు లర్పించారు.

ఈ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాధవ రెడ్డి, మొయినాబాద్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి, అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, వైస్ ప్రెసిడెంట్ దర్శన్ చారి పాల్గొన్నారు. వీరితో పాటు కోశాధికారి రమేష్ చారి, ప్రచార కార్యదర్శి కమ్మరి శ్రీనివాస్ చారి, మాజీ అధ్యక్షులు కృష్ణమాచారి, అలంపురి మోహన చారి, రాఘవేంద్ర చారి తదితరులు పాల్గొని జయశంకర్ సార్‌కు జోహార్లు అర్పించారు.

# తండ్రి నుంచే ప్రాణహాని ఉంది!

### -కాంగ్రెస్ ఎమ్మెల్యే తనయుడు సంతోష్ గౌడ్ సంచలన ఆరోపణలు
### -ప్రేమ వివాహం ఇష్టం లేకే అనుచరులతో దాడులు చేయిస్తున్నారని ఆవేదన
### -రక్షణ కల్పించాలని పోలీసులకు విజ్ఞప్తి




రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ కుటుంబంలో చెలరేగిన తీవ్ర వివాదం స్థానికంగా పెద్ద దుమారాన్ని రేపుతోంది. తన తండ్రి నుంచే తనకు, తాను పెళ్లి చేసుకోబోయే యువతి కుటుంబానికి ప్రాణహాని ఉందంటూ ఎమ్మెల్యే కుమారుడు సంతోష్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మణికొండ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు పట్లోళ్ల రూపా రెడ్డి కుమార్తెను సంతోష్ గౌడ్ ప్రేమించారు. వీరిద్దరికీ గతంలోనే నిశ్చితార్థం (ఎంగేజ్మెంట్) కూడా జరిగింది. అయితే, ఈ వివాహం ఇష్టం లేని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, తన రాజకీయ బలాన్ని ఉపయోగించి రూపా రెడ్డి కుటుంబాన్ని, తనను వేధింపులకు గురిచేస్తున్నారని సంతోష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రోద్బలంతో ఆయన అనుచరులు పట్లోళ్ల రూపా రెడ్డి ఇంటిపైకి చొరబడి దాడికి తెగబడ్డారని, ఆ సమయంలో తాను కూడా ఇంట్లోనే ఉన్నానని సంతోష్ తెలిపారు. ఏ క్షణంలోనైనా తమపై ప్రాణాంతక దాడి జరిగే అవకాశముందని ఆయన తీవ్ర భయాందోళన వ్యక్తం చేశారు. రూపా రెడ్డి ఎలాంటి ఆర్థిక అక్రమాలకు పాల్పడకపోయినా, కావాలనే ఆమెపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని పేర్కొన్నారు. తమపై జరిగిన దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎమ్మెల్యే ఒత్తిళ్ల కారణంగా పోలీసులు కేసు నమోదు చేయడం లేదని, తండ్రికే వత్తాసు పలుకుతున్నారని ఆయన ఆరోపించారు. ఇకముందు తమపై గానీ, కాబోయే భార్య కుటుంబంపై గానీ ఎలాంటి దాడి జరిగినా దానికి తన తండ్రి ప్రకాష్ గౌడే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా పట్లోళ్ల రూపా రెడ్డి కుమార్తెతో తన వివాహం జరిగి తీరుతుందని సంతోష్ ధీమా వ్యక్తం చేశారు. పోలీసులు తక్షణమే స్పందించి, రూపా రెడ్డి ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం టీఎస్‌యూటీఎఫ్ బలోపేతమే లక్ష్యం



### - వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు టీఎస్‌యూటీఎఫ్‌లో చేరిక

రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం ఉద్యమబాటలో ముందుకు సాగుతున్న తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్)లో వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయ నాయకుడు కె. నాగరాజు ఆధ్వర్యంలో డీటీఎఫ్ జిల్లా నాయకుడు జె. శ్రీనివాస్ రావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజేంద్రనగర్‌కు చెందిన ఉపాధ్యాయులు, టీపీఆర్‌టీయూ జిల్లా నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన పలువురు నాయకులు టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షించడం, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యా రంగ అభివృద్ధికి కృషి చేయడం సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా డీఏ బకాయిలు విడుదల, పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టడం, హెల్త్ కార్డుల సమర్థ అమలు, వైద్య సేవల మెరుగుదల, ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యల పరిష్కారం, టెట్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత కల్పించడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని, రాష్ట్రంలోని ప్రతి ఉపాధ్యాయుడు టీఎస్‌యూటీఎఫ్‌తో కలిసి ఉద్యమాల్లో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల ఐక్యత ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తోందని, రాజేంద్రనగర్ మండలంలో కూడా అనేక మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సభ్యత్వం స్వీకరిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యలపై మరింత బలమైన ఉద్యమాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.మంలో జి. శేఖర్ రెడ్డి, మహ్మద్ సాహెబ్ అలీ, ప్రకాష్, బాలరాజు, వెంకట్, సతీష్, నాగరాజు తదితర ఉపాధ్యాయ నాయకులు, సభ్యులు పాల్గొని టీఎస్‌యూటీఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని సంకల్పించారు.



## జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

### పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 06 (వార్త వేదిక సూర్య)

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 07న బౌద్ధనగర్ డివిజన్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు సభ్యులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు మంద జగన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. భారత చేనేత రంగానికి విశిష్ట సేవలందిస్తున్న చేనేత కార్మికుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. చేనేత కళను, చేనేత కార్మికుల శ్రమను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, యువత, మహిళలు మరియు చేనేత వృత్తితో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఐక్యతతో నిర్వహించే ఈ వేడుకలు చేనేత రంగ అభివృద్ధికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి: టాసా

రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాసా) ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టాసా ప్రతినిధులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలైన న్యాయం, సమానత్వం, స్వాభిమానం స్ఫూర్తితో విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధన, పరిశోధన, ఇతర ఉద్యోగుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన విద్య, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలను బలోపేతం చేయాలంటే నియామకాలు అత్యవసర మని పేర్కొన్నారు. అదేవిధంగా, పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాన్ని కాలానుగుణంగా పెంచి సవరించాలని కోరారు. దీనివల్ల వ్యవసాయ విద్య, పరిశోధనల వైపు యువతను మరింతగా ఆకర్షించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. బోధనా సిబ్బందికి చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని టాసా డిమాండ్ చేసింది. ఉద్యోగుల న్యాయమైన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించడం వారి మనోబలాన్ని పెంపొందించడమే కాకుండా విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడు తుందని పేర్కొంది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విశ్వవిద్యాలయ ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచాలని టాసా కోరింది. దీంతో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, శాస్త్రవేత్తల సేవలను మరింత కాలం వినియో గించుకునే అవకాశం కలుగుతుందని తెలిపింది. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు నిజమైన నివాళి అంటే విశ్వవిద్యాలయంలో విద్య, పరిశోధన, ఉద్యోగుల సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయడమేనని టాసా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సల్ల సౌజన్య పేర్కొన్నారు.

## ఆషాఢ మాసంలో సంప్రదాయానికి ప్రతీకగా గోరింటాకు వేడుకలు

రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :



ప్రతి సంవత్సరం నిర్వహించే ఆనవాయితీని కొనసా గిస్తూ, ఈ ఏడాది కూడా ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు కార్యక్రమాన్ని బీజేపీ అభిమానులతో కలిసి ఉత్సాహంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహి ళలు సంప్రదాయబద్ధంగా గోరింటాకు పెట్టుకునిఆషాఢ మాస విశిష్టతను గుర్తు చేసుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో గోరింటాకు వేడుకలు మహిళల ఐక్యతకు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు కుటుంబ బంధాలను, సామాజిక స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పనాగిరెడ్డి, స్వర్ణలత, లావణ్య, పుష్ప కొంగల్ల, మీనాకుమారి, శ్రీలత కాడెం, సరిత, శకుంతల గుమ్మకొండ, భారతి, విజయ, అనిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడి ఓటు నమోదే లక్ష్యం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 06(వార్త వేదిక సూర్య)




ప్రతి అర్హుడి ఓటు నమోదే లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అధికారులు వేగవంతంగా కొనసాగిస్తున్నారు. అర్హులైన ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన వివరాలను ధృవీకరిస్తున్నారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత సిబ్బంది పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించడమే ఈ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైతే సవరణలు, మార్పులు, కొత్త నమోదుల కోసం ా×= కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అఖిల తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 79
శుక్రవారం
07 ఆగష్టు 2026



## రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం

**రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :**
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రావిడెంట్ కెన్వర్త్, ప్రేమావతిపేట్ గ్రామానికి చెందిన చిట్టి మోహన్ (55) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటి నుంచి వెళ్లిన ఆయన ఇప్పటి వరకు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిట్టి మోహన్ ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించినట్లయితే వెంటనే సమీపంలోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, లేదా కుటుంబ సభ్యులను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆయనకు సంబంధించిన ఏ చిన్న సమాచారం ఉన్నా వెంటనే తెలియజేసి కుటుంబానికి సహకరించాలని ప్రజలను కోరారు.

## అమ్మవారి బోనాల మహోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు.. భావన ఋషి కాలనిలో ఆలయ సుందరీకరణ

**రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :**



మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి కాలనిలో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయంలో ఈ నెల 9వ తేదీ ఆదివారం జరగనున్న బోనాల మహోత్సవాల ఏర్పాట్లు వేగంగా కొనసాగు తున్నాయి. గురువారం దేవాలయానికి రంగులద్దింపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధి సామల యాదయ్య మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం భక్తుల సహకారంతో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది కూడా అమ్మవారి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిం చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భావన ఋషి కాలనీతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## హైడ్రాలో 150 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (వార్త వేదిక సూర్య ) :**
హైడ్రాలో (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) మొత్తం 150 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో డీఆర్ఎఫ్ అసిస్టెంట్ 100 పోస్టులు, హెవీ వెహికల్ డ్రైవర్ 50 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత విద్యార్హతగా నిర్ణయించారు. అభ్యర్థుల వయస్సు 35 సంవత్సరాల లోపు ఉండాలి. భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించే శారీరక దారుఢ్య పరీక్షల్లో 800 మీటర్ల పరుగు 2 నిమిషాల 50 సెకన్లలో, 100 మీటర్ల పరుగు 15 సెకన్లలో, లాంగ్ జంప్ 4 మీటర్లు, 7.26 కిలోల షాట్‌పుట్‌ను 6 మీటర్లు విసరాల్సి ఉంటుంది. అభ్యర్థులు 10వ తరగతి ఒరిజినల్ మెమో, గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తప్పనిసరిగా తీసుకురావాలి. డ్రైవర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా సమర్పించాలి.
శారీరక పరీక్షలు ఆగస్టు 8, 9 తేదీల్లో ఉదయం 5 గంటలకు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గునుగుర్తి దర్శన్ (చిన్న ) జన్మదిన వేడుకలు

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 06 (వార్త వేదిక సూర్య):**





మండల పరిధిలోని చిలుకూరు గ్రామ చిలుకూరు గ్రామానికి చెందిన గునుగుర్తి దర్శన్ ( చిన్న )జన్మ దిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారెడ్డి కృష్ణారెడ్డి ,ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువా బొకేతో సన్మానించారు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు వారు ఆయన మాట్లాడుతూ చిలుకూరు బాలాజీ ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉండాలని అన్ని రంగాలలో అంచలంచుల గా ఎదగాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు సంతోషంగా ఉండాలని అందరూ
ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో షాబాద్ ప్రవీణ్, పూసల పరమేష్, భాస్కర్,,రవి,నర్సింగ్ రావు,సన్నీ,చంటి, రాంపల్లి సంతోష్ కుమార్ చారి, హైమద్, అభిలాష్ గౌడ్ నరేష్ గౌడ్ జన్మదిన వేడుకలు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ దరఖాస్తులు చేసుకోండి

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. జగదీష్**



**సంగారెడ్డి,వార్త వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 6:**
సంగారెడ్డి జిల్లాలోని డిగ్రీ పాసైన విద్యార్థులు బిసి స్టడీ సర్కిల్ హైదరాబాద్ లో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్-కమ్- మెయిన్స్) - 2027 ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 7 అని సంగారెడ్డి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీ. ఎ.జగదీష్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం 150 మంది అభ్యర్థులకు ప్రవేశం కల్పించబడుతుంది. 100 మంది ఆన్లైన్ స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడతారు. గతంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన 50 మంది అర్హులైన అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష లేకుండానే నేరుగా ప్రవేశంకల్పించబడుతుంది.అభ్యర్థులకు కల్పించబడే సౌకర్యాలునెలకు రూ.5,000 స్టైపెండ్ (హాజరు నిబంధనలకు లోబడి) ఒకసారి రూ.5,000 పుస్తక నిధి, గ్రంథాలయ సౌకర్యం విషయ నిపుణులు, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధనసబ్జెక్ట్ వారీగా పరీక్షలు నిర్వహణ మూల్యాంకనం మెరుగుదల సూచనలు అందిస్తారని అన్నారు.అర్హతలు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఉద్యోగంలో ఉండకూడదు. ఇతర విద్యా కోర్సులు అభ్యసించకూడదు. ఇతర ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారా ఇలాంటి ఉచిత కోచింగ్ పొందకూడదు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్-2027 నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగి ఉండాలని కోరారు. కుటుంబ వార్షిక ఆదాయం :గ్రామీణప్రాంతం:రూ.1.50 లక్షలలోపు పట్టణ ప్రాంతం: రూ.2.00 లక్షలలోపు ఉండాలని అన్నారు.ముఖ్యమైన తేదీలుఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:07-08-2026హాల్ టికెట్లు డౌన్లోడ్: 13-08-2026 నుండి స్క్రీనింగ్ పరీక్ష:16-08-2026
ఫలితాలు: 19-08-2026
ధ్రువపత్రాల పరిశీలన:21-08-2026 నుండితరగతుల ప్రారంభం: 24-08-2026.కావున అర్హులైన ఉ ఆసక్తి కలిగిన సంగారెడ్డి జిల్లాకు చెందిన అభ్యర్థులు బిసి స్టడీ సర్కిల్ వెబ్ సైట్‌షుష్.స్రఎిఎర్‌బఎఎుఅతీఎ్రీవ.ఎ్ర్య్ర.్రశీజ.అఅ ద్వారా తేది: 07-08-2026 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.మరిన్ని వివరాలకు 08455-277015, 9494390803 నెంబర్ లను లేదా బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం, వెలుగు ఆఫీస్ క్యాంపస్, బైపాస్ రోడ్, సంగారెడ్డి నందు ఆఫీస్ వేళలలో వేరుగా సంప్రదించగలరని పేర్కొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన డా. విశారదన్ మహారాజు



**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య )**
ధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజు ముఖ్య అతిథిగా హాజరై నూతన జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన హక్కులు మరియు రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ధర్మ సమాజ్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు,బిసి, ఎస్.సి,ఎస్.టి - జె ఏ సి జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, మలిగి యాదయ్య, బాబు రావ్ నాయక్,ధర్మ సమాజ్ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎల్లయ్య, జగన్, వంశీ, రవి, వినోద్, సుధాకర్, లింగయన్, సైదులు, శేఖర్, మహేశ్, తదితర నాయకులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, బిసి, ఎస్.సి,ఎస్.టి - జె ఏ సి ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలకు నిలయాలుగా ప్రభుత్వ హాస్టళ్లు



మురళీకృష్ణ. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి.



**నాంపల్లి ఆగస్టు 06(వార్త వేదిక సూర్య)**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని గురువారం ఎస్సి బాలుర హాస్టల్ ని ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ పై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని, నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని ఆరోపించారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న విద్యార్థులకు రావాల్సిన దుప్పట్లు, పెట్టెలు, ప్లేట్లు, నోట్ బుక్స్,దుస్తులు ఇవ్వడం లేదని, హాస్టల్స్ లో మరుగుదొడ్లు, స్నానపు గదులు, దీనివలన విద్యార్థులు నాన అవస్థలు పడుతున్నారని, భవనాలను వెంటనే రిపేర్ చేయాలని,ప్రభుత్వం చెప్పే మాటలు, చేతలకు పొంతన లేదని విమర్శించారు. విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కాటిక ప్రేమ్ కుమార్, ఋషిపాక నిఖిల్, సిద్ధార్థ్, సాయి తేజ, అనిల్ కుమార్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ ( ఆర్డీవో )దేవరకొండ వినతి పత్రం



**దేవరకొండ ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య ):-**
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీలో ప్రభుత్వ భూముల పరిరక్షణ మరియు భూకబ్జాల నివారణ గురించి వినతి గత కొన్ని రోజులుగా వస్తున్న ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురితమైన చింతకుంట్ల గ్రామంలోని భూకబ్జాలకు సంబంధించిన మా గ్రామంలోని సర్వే నెం. 12లో ఉన్న 23.17 గుంటల ప్రభుత్వ భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, ఆ ప్రభుత్వ భూమికి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించవలసిందిగా చింతకుంట్ల గ్రామ ప్రజలం మనవి చేస్తున్నాము. అదేవిధంగా, చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ భూములను " ఎమ్మార్వో కొండమల్లేపల్లి " గారిచే సమగ్రంగా సర్వే చేసి, ఎవరైనా అక్రమంగా కబ్జా చేసి సాగు చేస్తున్నట్లయితే ఆ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని, ఆయా భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి శాశ్వత రక్షణ కల్పించవలసిందిగా గ్రామ ప్రజల మీ ద్వారా వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల గ్రామ ఉప సర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డ్ మెంబర్లు కలగొని రమేష్, ఏకుల వినోద్ యూత్ కాంగ్రెస్ దేవరకొండ జనరల్ సెక్రటరి ఏకుల అంబేత్కర్ కొండ మల్లేపల్లి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఎదుల్ల ఎల్లయ్య ఎమ్మార్పీఎస్ చింతకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వస్కుల శ్రీను ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు పంది సాయిలు ఎమ్మార్పీఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది నగేష్ శవ్వ మదార్, ఏకుల రామస్వామి మాదగోని ఆంజనేయులు కావటి సాయిలు తదితరులు పాల్గొన్నారు

## ఆంగోత్ సంతోష్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్



**దేవరకొండ ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):-**
దేవరకొండ మండలం లోని కర్నాటి పల్లి గ్రామం బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆంగోత్ సంతోష్ నాయక్ గారి పుట్టిన రోజు సందర్భంగా వారికి శాలువతో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఆయన వెంట బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, కేతావత్ హరిలాల్ నాయక్, సర్పంచ్ తులసీరామ్ నాయక్ , నేనావత్ నాగార్జున నాయక్, చిత్రం రమేష్ , దేవావత్ నిరంజన్, ప్రసాద్, అలీమ్, గణేశ్ , ప్రసాద్ , శ్రవణ్ , వాసు, రాజా తదితరులు ఉన్నారు



# నల్లగొండ



## నర్కుడ గ్రామంలో రూ.6 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**- 5వ, 11వ వార్డుల్లో గ్రామ పంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం -- సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**

**రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :**
గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నర్కుడ గ్రామ పంచాయతీ పరిధిలో రూ.6 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభమైంది.గ్రామ పంచాయతీ నిధులతో 5వ వార్డు, 11వ వార్డుల్లో సుమారు రూ.6 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ, ప్రతి ప్రాంతానికి అవసరమైన రహదారులు, మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి: జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :**




తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంతపరమైన దిశానిర్దేశం, నిబద్ధత, త్యాగస్ఫూర్తి భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మల్లయ్యతో పాటు జోనల్ కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## అమెరికా నుంచి తిరిగి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావుకు ఘన స్వాగతం

**రాజేంద్రనగర్, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య ) :**



అమెరికాలో నిర్వహించిన తెలుగు మహాసభలు ముగించుకొని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్‌చందర్ రావుకు రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి చేరుకొని పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయంగా స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి, పొన్నమోని మల్లేష్ యాదవ్, సాబాధ విజయ్ కుమార్, చేడం వెంకటరమణ గుప్తా, కొత్త సోల్కర్ రెడ్డి, శేఖర్, రామారావు, సాయి స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యక ర్తలు ఉత్సాహంగా పాల్గొని రామ్‌చందర్ రావుకు స్వాగతం పలికారు.

## చేనేతలో ప్రతిభ కనబర్చిన కళాకారుల కు అవార్డులు

**తమ ఇక్కత్ డిజైనర్ల ద్వారా తమ కార్మికులు అవార్డులకు ఎంపిక కావడం పట్ల వి. శ్రీనివాస్ హర్షం వ్యక్తం**



**గట్టుప్పల.ఆగస్టు 6.వార్త వేదిక సూర్య:**
ఆగస్ట్ 7 న జాతీయ చేనేత దినోత్సవన్ని పురస్కరించుకొని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఇచ్చే శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు తమ కార్మికులు నలుగురు ఎంపిక కావడం పట్ల చేనేత పారిశ్రామిక నాయకులు వర్కల శ్రీనివాస్ యాదగిరి సంతోషం వ్యక్తం చేశారు. వర్కలా శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కళాకారల ప్రతిభ ను ప్రోత్సహించటం చాలా గొప్ప విషయం అని అదే విధంగా వారిని గుర్తించి వారి నైపుణ్యానికి అవార్డులు ఇవ్వటం మాకు గర్వకారణమని అన్నారు .తమ కళాకారుల గుండు చంద్రకళ సంగిశెట్టి పద్మ గుర్రం బాలరాజు వాలుగొండ దశరథ పోచంపల్లి ఇక్కత్ చీరల నందు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులకు ఎంపికయ్యారని. తెలిపారువివిధ రకాల కొత్త డిజైన్ తో కొత్త ఇనోో్నవేషన్ చేస్తున్నామని తెలిపారు.



# నాగర్‌కర్నూల్



## కలెక్టర్‌ను కలిసిన బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు

ఆగస్టు06వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

కొల్లాపూర్ మండల పరిధిలోని ఎన్మన్ బెట్ల వీరనాయిని చెరువుకు శాశ్వత నీటి వసతి కల్పించి, మూడు దశాబ్దాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న రైతుల సమస్యకు ముగింపు పలకాలని కోరుతూ బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు గ్రామ రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరనాయిని చెరువు కేవలం ఒక చెరువు కాదు... వందలాది రైతు కుటుంబాల జీవనాధారం అని అన్నారు. గత 30 ఏళ్లుగా చెరువుకు శాశ్వత నీటి వసతి లేకపోవడంతో రైతులు ప్రతి పంట సీజన్‌లో ఆందోళనతో వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ప్రభుత్వం హామీలు ఇచ్చిందేగానీ, సమస్య మాత్రం ఇప్పటికీ పరిష్కారం కాలేదని పేర్కొంటూ, ఇక ఆలస్యం చేయకుండా వీరనాయిని చెరువుకు శాశ్వత నీటి వసతి కల్పించి వేల ఎకరాలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. రైతు చెమటకు విలువ ఇవ్వడం అంటే సాగునీటిని అందించడం అని ఆయన స్పష్టం చేశారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ, రైతుల న్యాయమైన హక్కుల కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి పోరాడుతుందని ఎల్లేని సుధాకర్ రావు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు

ఆగస్టు06 వనపర్తి( వార్తా వేదిక సూర్య )

కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, ప్రొఫెసర్ కొత్తపల్లి ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, సర్పంచులు, మరియు మాజీ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరులు, పార్టీ సీనియర్ జూనియర్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా జయశంకర్ సార్ చిత్ర పటాన్నికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప నాయకుడు ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో

బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు, పార్టీ శ్రేయోభిలాషులకు సోషల్ మీడియా తరపున డీకే మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ 06 ఆగస్టు( వార్త వేదిక సూర్య ) :



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే ఊపిరిగా తన యావజ్జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత భావజాల యోధుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు.జయశంకర్ వారు ముందుండి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించారని, ముఖ్యంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జాతీయ బిసి సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ బిసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సిఎచ్ రేణుక యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య, మహిళా నాయకురాలు లలిత బిసి యువ నాయకులు వెంకటేష్, వినోద్, ప్రవీణ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్లో ప్రత్యేక ఆరోగ్యశిబిరం

ఆగస్టు06 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



వీపంగండ్ల మండలం కొప్పునూరు ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్లో గురువారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డా.రాజశేఖర్ 61 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వర్షాకాల సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షిత తాగునీటి వినియోగంపై విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.

# హామీలు అమలు చేయకపోతే అసెంబ్లీ ముట్టడి

**ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయకపోతే సంఘమే ప్రతిష్ఠిస్తుంది**

**అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర'లో ప్రభుత్వాలకు కల్లుగీత కార్మిక సంఘం హెచ్చరిక**



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలు, అమరుల త్యాగాల స్ఫూర్తిని చాటే లక్ష్యంతో చేపట్టిన "అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర" గురువారం నల్లగొండకు చేరుకుంది. బస్సు యాత్ర నల్లగొండ క్లాక్‌టవర్ సెంటర్‌కు చేరుకోగా, సంఘం నాయకులు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్లాక్‌టవర్ నుంచి భారీ ర్యాలీగా టీఎన్‌జీవో భవన్‌కు చేరుకుని బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న అధ్యక్షత వహించారు. సభలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పాల్గొని గీత కార్మికుల సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై ప్రసంగించారు.

**హామీలు అమలు చేయకపోతే అసెంబ్లీ ముట్టడిస్తాం**

రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ మాట్లాడుతూ, ఆగస్టు 2 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న చైతన్య యాత్రకు మూడు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీల అమలు, గత పదేళ్ల పోరాటాల విజయాలను కార్మికులకు వివరించడం, సంఘం కోసం సేవలందించి అమరులైన నాయకులను స్మరించుకోవడం ఈ యాత్ర ఉద్దేశమని తెలిపారు.

ఎన్నికల సమయంలో రూ.2 వేల పెన్షన్‌ను రూ.4 వేలకు, రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచుతామని, ప్రమాద బాధిత కుటుంబాలకు 30 రోజుల్లో సాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రమాదాలకు గురైన, మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు సుమారు రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు నిండిన ప్రతి గీత కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయాలని, రాష్ట్రంలోని ప్రతి గీత కార్మికుడికి 'కాటమయ్య రక్షణ కవచం' అందించాలని కోరారు.

నందనం నీరా ప్రాజెక్టును వెంటనే ప్రారంభించి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని, గీత కార్పొరేషన్ చైర్మన్‌కు పూర్తి స్థాయి అధికారాలు, కార్యాలయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులను ఐక్యం చేసి సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో భారీ ఉద్యమాలు చేపట్టి, అవసరమైతే లక్షలాది మంది కార్మికులతో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

పాపన్న విగ్రహం ఏర్పాటు చేయకపోతే సంఘమే ప్రతిష్ఠిస్తుంది. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు కోసం గత ప్రభుత్వమే నిధులు కేటాయించి జీవో జారీ చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయడం లేదని రమణ విమర్శించారు. ఆగస్టు 18లోపు విగ్రహ ప్రతిష్ఠాపన ప్రక్రియ ప్రారంభించకపోతే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘమే ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**గీత కార్మికుల హక్కులకు పోరాటమే మార్గం**

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ యాత్ర ఎన్నికల కోసం కాదని, గీత కార్మికుల హక్కులు, అమరుల త్యాగాల స్ఫూర్తిని కొత్త తరానికి చాటేందుకేనని అన్నారు. కల్లుగీత వృత్తి అత్యంత ప్రమాదకరమైనదైనా, ఇప్పటికీ ఆధునికీకరణ జరగలేదని, ప్రభుత్వాలు కోట్ల రూపాయల ఆదాయం పొందినా గీత కార్మికుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. కల్లుకు మార్కెట్ కల్పించడం, వృత్తి ఆధునికీకరణ, ప్రమాదాల నివారణ చర్యలు, తాటి, ఈత ఉత్పత్తులకు ప్రోత్సాహం, నీరా ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు వంటి డిమాండ్లపై ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు.నల్లగొండ జిల్లా చారిత్రాత్మకంగా గీత కార్మికుల ఉద్యమాలకు కేంద్రంగా నిలిచిందని, గతంలో ఇక్కడి పోరాటాల ద్వారానే అనేక హక్కులు సాధించుకున్నామని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో మరోసారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఆగస్టు 18 తర్వాత ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు.

**హక్కులు పోరాడితేనే వస్తాయి కల్లు గీత కార్పొరేషన్**

మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని సమాజానికి చాటడంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. పది సంవత్సరాల క్రితం చేపట్టిన చైతన్య యాత్ర ఫలితంగానే ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహానికి గత ప్రభుత్వం రూ.3 కోట్ల నిధులు కేటాయించి జీవో జారీ చేసిందని గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, రూ.4 వేల పెన్షన్, గౌడలకు వైన్‌షాపుల్లో 25 శాతం రిజర్వేషన్, గీత కార్మికుల సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

కల్లు గీత కార్మికుల భద్రత కోసం రూపొందించిన కాటమయ్య రక్షణ కవచంను ప్రతి కార్మికుడికి ఉచితంగా అందించాలని, నీరా కేఫ్‌లు, నీరా ప్రాజెక్టులను పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హక్కులు ఎవరూ దానం చేయరని, పోరాటం ద్వారానే సాధించుకోవాలని పేర్కొంటూ, ఆగస్టు 18లోపు ప్రభుత్వం డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

**పలు సంఘాల సంఘీభావం**

సర్దార్ సర్వాయి పాపన్న చైతన్య యాత్ర నల్గొండ జిల్లా కేంద్రానికి చేరుకొని టీఎన్జీవో భవన్లో జరిగిన సభలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ పాల్గొని మాట్లాడుతూ 60 సంవత్సరాల పోరాట చరిత్ర గలిగిన కల్లుగీత కార్మిక సంఘం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు కల్లుగీత కార్మికులు చేసే పోరాటాలకు తమ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని సంఘీభావం తెలియజేశారు.కార్యక్రమంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర బృందం సభ్యులు ఎలుగురి గోవిందు, గౌలి వెంకన్న, బాల్య వెంకట మల్లయ్య, వి వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, చెరుగోని సీతారాములు, మద్ది అంజిబాబు ఉన్నారు. నల్గొండ జిల్లా గౌరవాధ్యక్షులు పామనగుండ్ల అచ్చాలు, రాచకొండ వెంకట్ గౌడ్, పాలకూరి జగన్, ఉప్పల గోపాల్, గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 10 న జైల్ బరో జయప్రదం చేయండి : సిఐటియు

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య )



కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆగస్టు పదిన జరుగు జైల్ బరో జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ ను పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ కు, పవర్లూమ్ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుపల్లి శ్రీనివాస్ కి భారత ఆహార సంస్థ గోదాం మేనేజర్ కు, బేవరేజ్ కార్పొరేషన్ గోదాం మేనేజర్ కు నోటీసులు అందజేసి పదిన జైల్ బరో కార్యక్రమం సందర్భంగా నల్లగొండ పట్టణంలో జరుగు నిరసన ర్యాలీలో పాల్గొంటామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్పోరేట్లకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ విధానాలు మానుకొని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాలు అన్ని రకాల జాతీయ రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నల్లగొండ పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్, ఎఫ్ సి ఐ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న, బేవరేజ్ కార్పొరేషన్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చల్ల యాదయ్య, వివిధ సంఘాల నాయకులు పేర్ల సంజీవ, పందుల లింగయ్య, కత్తుల సావిత్రి, పెండెం బుచ్చి రాములు, సూరపల్లి భద్రయ్య, జేరిపోతుల సైదులు, క్యాస రమేష్, పాలకూరి సైదులు, జీడిమెట్ల నరసింహ, పగిళ్ల రాములు, వెల్కమ్ అంజనేయులు, దేవులపల్లి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా నర్సింగ్ భట్ల సొసైటీ ఎన్నికలు

**ఓటుకోసం తరలివచ్చిన నాలుగు తరాల ఓటర్లు**

**ఎన్నికల్లో సొసైటీ అధ్యక్షుడిగా అంబటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా అంబటి జానకి రాములు గెలుపు**

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య )

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, నర్సింగ్ భట్ల గ్రామం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్షుడిగా అంబటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా అంబటి జానకి రాములు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి జోత్స్న ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలకు సబ్ ఇన్స్ పెక్టర్(ఎస్ఐ) శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నర్సింగ్ భట్ల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో మొత్తం 158 మంది సభ్యులు ఉండగా బుధవారం నాడు జరిగిన ఎన్నికల్లో 136 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నర్సింగ్ భట్ల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ తొమ్మిది మంది డైరెక్టర్లను సభ్యులు ఓటేసి ఎన్నుకున్నారు. వారిలో నర్సింగ్ భట్ల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ అధ్యక్షుడుగా మాజీ సర్పంచ్ అంబటి మల్లయ్య కుమారుడు అంబటి వెంకటేశం ఎన్నికకాగా, కార్యదర్శిగా అంబటి జానకి రాములు, ఉపాధ్యక్షుడుగా అంబటి అంజయ్య ఎన్నికయ్యారు. ఈమేరకు ఎన్నికల అధికారిణి జోత్స్న అధికారికంగా గురువారం ప్రకటించారు. గ్రామ చరిత్రలో తొలిసారి బ్యాలెట్ పోరు జరగడం,నాలుగు తరాల ఓటర్లు గ్రామానికి తరలిరావడం గమనార్హం.

## నేరేడుగొమ్ము గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల అభివృద్ధికి రూ.88.35 లక్షలతో శంకుస్థాపన

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది**

**- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ ఆగస్టు 6 (వార్తలు వేదిక సూర్య)



నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో గిరిజన సంక్షేమ నిధులు రూ.88.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్, ప్రత్యేక మరమ్మత్తులు మరియు టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులకు అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన విద్యార్థినులు మెరుగైన విద్యతో పాటు అన్ని వసతులతో చదువుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నేరేడుగొమ్ము గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలకు సంబంధిత శాఖ ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి, పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నూతన ఊపు వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, కొత్త భవనాల నిర్మాణం, మరమ్మత్తులు, పరిశుభ్రత, భద్రత వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు

విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచడంతో పాటు కాస్మోటిక్ చార్జీలను కూడా పెంచి విద్యార్థులకు మెరుగైన ఆహారం, అవసరమైన వస్తువులు అందేలా చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇది విద్యార్థుల ఆరోగ్యం, చదువులపై సానుకూల ప్రభావం చూపుతోందన్నారు

అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ విద్యను మరింత నాణ్యమైన స్థాయికి తీసుకెళ్లేందుకు చారిత్రాత్మక నిర్ణయాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విద్య, మౌలిక సదుపాయాలు, సాంకేతిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడానికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ పులికంటి సుధాకర్, మాజీ జడ్పీటీసీ కేతావత్ బాలు నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకుడు యుగేందర్ రెడ్డి, గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య సోమాని నాయక్, పరిసర గ్రామాల సర్పంచులు, కొప్పుల సురేందర్ రెడ్డి, హేమ్లా నాయక్, స్థానిక ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను, పరిసర గ్రామాల ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, రామావత్ మోహన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలి

**-- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

దేవరకొండ ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):-



రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన బిఆర్ఎస్వీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ....పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఆయన అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ నిధుల విడుదలలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్ల వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా విద్యార్థుల ఉన్నత విద్యకు ఆటంకం కలుగుతోందని అన్నారు.విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని ఆయన అన్నారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలన్నింటినీ తక్షణమే విడుదల చేసి వారి భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యను రాజకీయాలకు అతీతంగా పరిగణించి, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ నాయకులు బత్తుల ఆంజనేయులు, కొర్ర రాజేష్, అనిల్, వెంకటేష్, శ్రీను, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 79
శుక్రవారం
07 ఆగష్టు 2026



## లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎ ఆధ్వర్యంలో యశోత్సవ్ అవార్డ్స్ నైట్

నాగర్ కర్నూల్ ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య )

ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందించిన లైన్స్ మెంబెర్స్ కు డిస్టిక్ గవర్నర్ 2025-26 లయన్ డాక్టర్ మహేందర్ రెడ్డి మరియు పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ సునీల్ కుమార్ గారు చేతుల మీదుగా అవార్డ్స్ తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ తెప్ప శ్రీనివాస్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఖ లోమార్షియల్ ఆర్ట్స్ డిస్టిక్ చైర్పర్సన్ గా ఉండి . 40 సంవత్సరాలుగా తై క్వాండో మార్షల్ ద్వారా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పేద విద్యార్థిని విద్యార్థులకు తై క్వాండో మార్షియల్ ఆర్ట్స్ నేర్పుతూ వారిలో క్రమశిక్షణ తొ జిల్లా,మరియు రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో వారికి మంచి గుర్తింపు తెచ్చి విజేతలుగా నిలపడంలో విశేష కృషి చేస్తు, అనేక సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తునందుకు గాను ఇంటర్ నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవార్డుతో ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ అవార్డు రావడం నాగర్కర్నూల్ లయన్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు.

## ఎస్వి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి 110వ రాష్ట్ర ర్యాంకు

నాగర్ కర్నూల్ ఆగస్టు 6 ( వార్త వేదిక సూర్య )



బిజినపల్లి మండల పరిధిలోని పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ డ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి)కు చెందిన బి.ఎస్సి. యంపిసి విద్యార్థి పనుగంటి బాలరాజు (హాల్ టికెట్ నెం.: 69158280067) తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (o+ జూ+జు-2026)లో ఎం.ఎస్సి. ఫిజిక్స్ విభాగంలో 110వ రాష్ట్ర ర్యాంకు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు విద్యార్థిని అభినందించి, ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఫిజిక్స్ లెక్చరర్ శ్రీ బి. వెంకటేష్ మాట్లాడుతూ, బాలరాజు విజయం కళాశాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది బాలరాజును అభినందించారు.

## నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, మైనర్లతో డ్రైవింగ్ నేరం..

### ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో హెచ్చరించిన ట్రాఫిక్ పోలీసులు...

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య):

నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, మైనర్లతో వాహనాలు నడిపించడం చట్టరీత్యా నేరమని మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు గురువారం మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, మైనర్లతో డ్రైవింగ్ చేయించడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, తల్లిదండ్రుల బాధ్యతలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడిపితే వారితో పాటు తల్లిదండ్రులు కూడా చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని వివరించారు. ప్రతి వాహనానికి మోటారు వాహనాల నిబంధనలకు అనుగుణంగా స్పష్టంగా కనిపించే రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంబర్ ప్లేట్లు లేని వాహనదారులు, మైనర్ డ్రైవింగ్ చేసిన వారు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటిస్తూ సురక్షిత రవాణాకు సహకరించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:

### జిల్లా ఎస్పీ డా: వినీత్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6 (వార్తావేదిక సూర్య):

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, డీఎస్పీ మహేష్ తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. జయశంకర్ కేవలం ఉద్యమకారుడు మాత్రమే కాకుండా గొప్ప విద్యావేత్త, ఆలోచనాపరుడు, సమాజ సంస్కర్త అని కొనియాడారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేష్ మాట్లాడుతూ, ఆయన నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం, విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం, రాష్ట్రం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, అర్ఎస్ఐలు శ్వేత, శిరీష, శివయ్య, ఎస్సై పురుషోత్తం, ఏ ఆర్ ఎస్ ఐ యాదయ్య పోలీసు సిబ్బంది, శిక్షణ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘనంగా నివాళు లర్పించారు.

# ఆపదలో ప్రాణం కాపాడిన 'రక్తబంధం'



### సోషల్ మీడియా ద్వారా స్పందించిన రక్త దాతలు

నాగర్‌కర్నూల్ ఆగస్టు 6 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ జిల్లాలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే మరో సేవా ఘట్టం చోటు చేసుకుంది. మాణికంఠ ఆస్పత్రిలో డెంగ్యూ వ్యాధితో చికిత్స పొందుతున్న 17 ఏళ్ల యువకుడి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు అత్యవసరంగా 4 యూనిట్ల దీం ప్లేట్‌లెట్స్ అవసరమని సూచించారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు సామాజిక మాధ్యమాల ద్వారా అత్యవసరంగా రక్తదాతల కోసం విజ్ఞప్తి చేయగా, కేవలం 10 నిమిషాల్లోనే 10 మంది రక్తదాతలు స్పందించడం విశేషం. వారిలో ఐదుగురు దాతలు వెంటనే స్థానిక బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని ప్లేట్‌లెట్స్ దానం చేసేందుకు ముందుకు రావడం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా స్పందించిన రక్తదాతలను యూత్ రెడ్ క్రాస్ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ దామగట్ల కుమార్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "ఆపదలో ఉన్న ఒక ప్రాణాన్ని కాపాడేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా చేసిన పిలుపుకు యువత ఇంత వేగంగా స్పందించడం ఎంతో స్ఫూర్తిదాయకం. రక్తదానం, ప్లేట్‌లెట్ దానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే ప్రతి దాత సమాజానికి నిజమైన హీరో. ఇటువంటి సేవా భావం మరింత మందికి ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు. అత్యవసర సమాచారాన్ని విస్తృతంగా షేర్ చేసి సహకరించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులకు, అలాగే వెంటనే బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని సహకరించిన న్యాయవాదులు రాజేష్ బాబు, రమేష్, రాజు నాయక్ తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భవిష్యత్తులో కూడా అత్యవసర సమయాల్లో యువత ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు వచ్చి మరెందరో ప్రాణాలను కాపాడాలని దామగట్ల కుమార్ ఆకాంక్షించారు.

# మండల జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



### అధ్యక్షుడిగా జుర్కి వెంకట్ రాములు - ప్రధాన కార్యదర్శిగా వీరేష్ ఎన్నిక..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య ):

టీయూడబ్ల్యూజే (హెచ్-143) యూనియన్ ఆధ్వర్యంలో నవాబుపేట మండల జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ వరంగల్ శివకుమార్, కో-కన్వీనర్ చింతకాయల వెంకటేష్, జిల్లా నాయకులు రవికుమార్, కృష్ణ, రాష్ట్ర నాయకులు కిషోర్ సమక్షంలో సభ్యత్వ నమోదు, ఎన్నికల ప్రక్రియ చేపట్టారు. ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా జుర్కి వెంకట్ రాములు (నమస్తే తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా వీరేష్ (సాక్షి), ఉపాధ్యక్షులుగా నజీబ్ ఖాద్రి (వెలుగు), కుమార్ (సూర్య), కోశాధికారిగా వెంకటేష్ (ప్రజా దర్బార్), ప్రచార కార్యదర్శిగా బాలకిష్టయ్య (ఎస్ఆర్-6 న్యూస్), సంయుక్త కార్యదర్శిగా గోపాల్ (వాయిస్ టుడే), కార్యవర్గ సభ్యులుగా చిన్నయ్య (ఈనాడు), రవి గౌడ్ (విజయ క్రాంతి), శేఖర్ (వార్త వేదిక సూర్య) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జుర్కి వెంకట్ రాములు మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతే సంఘానికి బలమని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే (హెచ్-143) ఆశయాలకు అనుగుణంగా మండలంలోని పాత్రికేయుల హక్కులు, సంక్షేమం, వృత్తి గౌరవ పరిరక్షణ కోసం నూతన కమిటీ సమిష్టిగా పనిచేస్తుందని తెలిపారు. యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా నిలుస్తూ ప్రజలకు నిష్పాక్షిక, వాస్తవ వార్తలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. జిల్లా, రాష్ట్ర నాయకులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, సంఘం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మండలానికి చెందిన పలువురు నాయకులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**పెండింగ్ పీఆర్సీ, డీఏ బకాయిలు చెల్లించాలి --**

**2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలి...**

**సెప్టెంబర్ 1 మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు...**

**పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ యాదవ్...**

**ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి..**



మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, విద్యా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను ప్రభుత్వం ఇకపై జాప్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ యాదవ్ డిమాండ్ చేశారు. పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ (పీఆర్సీ), కరవు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయడంతో పాటు, సాధారణ భవిష్య నిధి (జీపీఎఫ్), సంపాదిత సెలవుల (ఈఎల్) బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉద్యోగులకు కాలపరిమితి వేతన విధానం (టైమ్ స్కేల్) ప్రకటించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించి, విద్యా వ్యవస్థ బలోపేతానికి అవసరమైన నిర్ణయాలు వెంటనే తీసుకోవాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను నిర్లక్ష్యం చేయడం సరికాదని, సమస్యల పరిష్కారమే విద్యా రంగ అభివృద్ధికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న నిర్వహించే మహా ధర్నాలో మండలంలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పీఆర్టీయూటీఎస్ సంఘంలో సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సదాశివుడు, కృష్ణసాగర్, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శశికిరణ్, జిల్లా కార్యదర్శులు అమర్‌నాథ్, ఓం ప్రకాష్, మండల ఉపాధ్యక్షుడు రామచంద్రయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నవాబుపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ గీతారాణి సుధాకర్ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన దుస్తులను పంపిణీ చేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, ఆయన ఆశయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజ సేవలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం నాయక్, ఎంపీవో బద్రునాయక్, ఉప సర్పంచ్ అజర్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేకే ట్రస్ట్ చైర్మన్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల ఏఎంసీ చైర్మన్ వి. నరసింహ చారి పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు.



# మహబూబ్‌నగర్



## ప్రభుత్వ భవనంలోకి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం మార్చాలని కలెక్టర్‌కు వినతి

### కావేరమ్మపేట పాత మున్సిపల్ భవనాన్ని వినియోగించాలని జేఏసీ నాయకుల విజ్ఞప్తి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య):

జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి ప్రాంతంలో ప్రైవేట్ అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కావేరమ్మపేటలోని పాత మున్సిపల్ ప్రభుత్వ భవనానికి తరలించాలని కోరుతూ స్థానిక జేఏసీ నాయకులు, యువకులు గురువారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ప్రస్తుతం బాదేపల్లిలోని ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం కారణంగా ప్రభుత్వంపై అనవసరమైన అద్దె భారం పడుతోందని పేర్కొన్నారు.

జాతీయ రహదారి--44కు ఆనుకుని ఉన్న కావేరమ్మపేటలోని పాత మున్సిపల్ ప్రభుత్వ భవనం ప్రస్తుతం ఖాళీగా ఉందని, ఆ భవనంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి అద్దె భారం తగ్గడమే కాకుండా, ప్రజలకు విశాలమైన పార్కింగ్ సౌకర్యం, మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. జాతీయ రహదారికి సమీపంలో ఉండటం వల్ల రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చే ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని, ఈ ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. బాదేపల్లిలోని అద్దె భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని కావేరమ్మపేట పాత మున్సిపల్ ప్రభుత్వ భవనానికి వెంటనే మార్చేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల, కావేరమ్మపేట జేఏసీ నాయకులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి నిర్వహణ

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పించిన అధ్యాపకులు, విద్యార్థులు

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య):



జడ్చర్లలోని బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య అధ్యాపకులతో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. 1952 ముల్కీ ఉద్యమం నుంచి తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన ఆయన, "నీళ్లు -- నిధులు -- నియామకాలు" అనే నినాదంతో తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని నింపారని పేర్కొన్నారు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేష కృషి చేశారని తెలిపారు. అలాగే కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా సేవలందించిన గొప్ప విద్యావేత్త, మేధావి, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తిగా ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. రాఘవేంద్ర రెడ్డి, మాధురి, రుక్యాభాను, నాగలక్ష్మి, వేణు, నర్సింగరావు, నర్సింలు, వెంకటయ్య, ఆంజనేయులు, రజిని, నాగరాజు, వెంకటేశ్వర్లు, లత, అదిల్, జగన్, రాజేందర్, శంకర్, ప్రతాప్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం: జిల్లా ఎస్పీ డి. జానకి..

### జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య):



తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను దేశ విదేశాలకు చాటిచెప్పి తన యావత్ జీవితాన్ని తెలంగాణకే అంకితం చేసిన మహనీయుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ డి. జానకి పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను దేశ, విదేశాలకు చాటి చెబుతూ ఉద్యమ స్ఫూర్తితో ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా ఆయన నిలిచారన్నారు. జయశంకర్ సార్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని, సమాజ సేవ పట్ల అంకితభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసు సేవలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణారెడ్డి, ఏఓ రుక్మిణి భాయ్, ఆర్ఐ అశోక్ కుమార్, ఆర్ఎస్ఐలు సత్యం, రాములు, కార్యాలయ సూపరింటెండెంట్లు తో పాటు జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కులు, రక్షణపై అవగాహన

**భువనగిరి//యాదగిరిగుట్ట ఆగస్టు 6: వార్త వేదిక సూర్య :** యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (ఐజూఖ) ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాలల రక్షణ, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధులు కె. హరిబాబు, ప్రతిభ. పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతావరణంలో జీవించే హక్కు ఉందని, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ, సమగ్ర అభివృద్ధి ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కులని తెలిపారు. పిల్లలపై ఎలాంటి హింస, వివక్ష, నిర్లక్ష్యాన్ని సహించరాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన కల్పిస్తూ, బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం చట్టవిరుద్ధమని వివరించారు. బాల్య వివాహాల వల్ల విద్యకు అంతరాయం ఏర్పడటంతో పాటు ఆరోగ్య, ఆర్థిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.

అలాగే బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పిస్తూ, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం చట్టవిరుద్ధమని, బాల కార్మిక వ్యవస్థ పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోక్సో (గూజూూ) చట్టం, బాల కార్మిక నిర్మూలన, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లలకు సంబంధించిన సమస్యలు లేదా అత్యవసర పరిస్థితుల్లో 1098



చైల్డ్ హెల్ప్‌లైన్కు సమాచారం అందించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది కె. హరిబాబు, ప్రతిభ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మందుల సామేల్ ను కలిసిన జనార్ధన్



**మోత్కూరు, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన కోమటి జనార్దన్ గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ను భువనగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జనార్దన్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ప్రధాన కార్యదర్శి, అమరావతి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు ఎండి అస్లాం, కుటుంబ భరోసా సభ్యులు ఉప్పల రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## బైక్ కారు డీ : ఒకరికి తీవ్ర గాయాలు



**మోత్కూరు, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దే గ్రామానికి చెందిన లింగస్వామి( 32 ) మోత్కూరు కు బైక్ పై గురువారం సాయంత్రం వస్తుండగా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చేరుకోగానే హైదరాబాద్ నుండి తిరుమలగిరి వైపు వెళ్తున్న కారు బైక్ ను బలంగా ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న లింగస్వామి కాలు నుజ్జు నుజ్జు ( తీవంగా గాయపడ్డారు ) గాయపడిన లింగస్వామిని 108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందించి, నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రికి తరలించినట్లు 108 పైలెట్ లాదినేని సోమేశ్వర్, ఈఎంటి తొంట భాస్కర్ తెలిపారు.

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళా కారులకు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్

**యాదగిరిగుట్ట ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య) :** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు మరియు స్వదేశీ భావనకు ప్రతీక అయిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత కళాకారులకు, నేతన్నలకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో 'స్వదేశీ ఉద్యమం' ఎంతటి కీలక పాత్ర పోషించిందో, నేటి నవ భారత నిర్మాణంలో కూడా చేనేత రంగం అంతే ప్రాధాన్యత కలిగి ఉంది. మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ, తమ నేత నైపుణ్యంతో దేశానికి గుర్తింపు తెస్తున్న చేనేత కళాకారులందరి శ్రమ ప్రతి ఒక్కరికీ అభినందనీయం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, నేతన్నల సంక్షేమానికి మరియు స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 'వోకల్ ఫర్ లోకల్' అనే నినాదంతో భారతీయ చేనేత ఉత్పత్తులను ప్రపంచ స్థాయి వేదికలపై నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటోంది.

చేనేత ఉత్పత్తుల వినియోగం మన దైనందిన జీవితంలో చేనేత వస్త్రాలను ధరించడం మరియు చేనేత ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా మన నేతన్నల ఆర్థిక పురోగతికి మద్దతుగా నిలవాలి.

మన భారతీయ సంస్కృతిని, స్వదేశీ రంగాన్ని కాపాడుకుంటున్న చేనేత కళాకారులందరికీ శ్రమకోవిద వందనాలు తెలియచేసారు.






# యాదాద్రి భువనగిరి

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం



**మోత్కూరు/ అడ్డగూడూరు ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య) ;** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలో తెలంగాణ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనతోపాటు ఆవిర్భావానికి, రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం కృషి చేసిన జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, మాజీ ఎంపిటిసి పూలపల్లి జనార్దన్ రెడ్డి, మండల నాయకులు పూజారి సైదులు, మందుల కిరణ్,రవి దయాకర్, బాబురావు,నవీన్ పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్‌కి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య) :** ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ ఆశయాలను సాధించాలని, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాతగా కొనియాడారు. జీవితాంతం స్వరాష్ట్ర సాధన కోసం తపించిన తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

## సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



**మోత్కూరు, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య):** సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దొంగ ఓట్లను తొలగించేందుకే కేంద్ర ప్రభుత్వం సర్ ప్రక్రియ చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియ గడువు ఈనెల 10 తో ముగుస్తుందని,ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



**మోత్కూరు, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు,మాజీ గీత కార్మిక సహకార సంఘం డైరెక్టర్ లోడే యాదగిరి ఇటీవల ఆకాల మృతి చెందారు. ఆయన ఆకాల మృతిచెందటం పట్ల శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ ( బిక్కేరు వాగు గుంటి ) సంతాపం వ్యక్తం చేసింది. గురువారం ఆయన చిత్రపటానికి ఆ ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి యాదగిరి ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ అధ్యకులు బత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బుర్ర కృష్ణ ,గౌరవ అధ్యకులు గనగాని చంద్రయ్య, సలహాదారులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బైరగాని ఉపేందర్, బుర్ర నర్సింహ్మా, బుషిగంపల నర్సయ్య, కానుగురాజు, గొడిశాల శ్రీనివాస్ కానుగు నరేష్,బుర్ర శ్యాం ప్రసాద్, దంతూరి మహేష్, బుర్ర పరశురాములు, ఉయ్యాల అంజయ్య, దాసగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య కార్మికుల వ్యవస్థను రూపుమాపాలి

**- సామాజిక సేవ నాయకురాలు శ్వేత**

**మోత్కూరు, ఆగస్టు 06 (వార్త వేదిక సూర్య):** బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( డి సి పి యు) సోషల్ వర్కర్ టి శ్వేత కోరారు. గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాల, కళాశాలలో బాలల సంక్షేమ చట్టాలపై బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతావరణంలో జీవించే హక్కు ఉందని తెలిపారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ , సమగ్ర అభివృద్ధికి ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కులని పేర్కొన్నారు. పిల్లలపై ఎలాంటి హింస వివక్ష, నిర్లక్ష్యం జరవకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలో కలిసి బాధ్యత కోసం వ్యవహరించాలన్నారు. బాల్యవివాహాల నిషేధంపై వివరిస్తూ బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండాకు ముందుకు వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా చూడవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాల కార్మిక వ్యవస్థ అవగాహన కల్పిస్తూ 14 సంవత్సరంలో పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్ట విరుద్ధమని, బాల కార్మిక వ్యవస్థ పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్ పై క్రియ ప్రతికూల ప్రభావం చూపుతోందని శ్వేత వివరించారు. అదేవిధంగా ఫోక్సో చట్టం, చైల్డ్ లేబర్ ( బాల కార్మిక వ్యవస్థ) మదకద్రవ్యాల (డ్రగ్స్ ) దుష్ప్రబావాలు, గుడ్ టచ్‌బిబి బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఇతరుల నుంచి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా 1098 ఫిర్యాదు చేయవచ్చునని,అలాంటి వారి వివరాలు పూర్తిగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. యాదమ్మ పాఠశాల,కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హర్ ఘర్ తిరంగా"ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి



**మోత్కూరు, ఆగస్టు 06 ( వార్త వేదిక సూర్య):** దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికి చేర్చే మహోత్తర కార్యక్రమమే హర్ ఘర్ తిరంగా ఉద్యమమని హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా కోబి కన్వీనర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక భాజపా కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధానమంత్రి చేపట్టిన హర్ ఘర్ తిరంగా పై సన్నాహక సమావేశం పట్టణ భాజపా అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జాతీయ పథకాన్ని ఎగరవేయడం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, దేశం పట్ల మనకున్న గౌరవం బాధ్యత సార్ చెప్పే జాతీయ కర్తవమని పేర్కొన్నారు. ఈ నెల 15 న జరిగే దేశ వ్యాప్తంగా జరిగే స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా,ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ,అన్నేపు సత్యనారాయణ కార్యదర్శి తీగల శ్రీధర్,స్థానిక నాయకులు ముత్తినేని తిరుమలేష్, నిలిగొండ మత్స్యగిరి చేకూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపురం కార్యదర్శి ఉపేష్‌కి వినతి పత్రం ఇచ్చిన గొర్రెల సంఘం కాపరులు




**యాదగిరిగుట్ట ఆగష్టు 6 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గొర్రెల కాపరుల సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శి ఉపేష్ కి గొర్రెల కాపరులు గడ్డి మేపడానికి పడుతున్న సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గొర్రెల కాపరులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో మరియు వెంచర్ల లో గొర్రెల కాపరులకు గడ్డి మేపడానికి అనుమతించాలని, గొర్రెల, మేకల పెంపకదారు లను ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని, గత ప్రభుత్వంలో గొర్రెల కాపరులకు 5 ఎకరాల భూమి కేటాయించింది దానిలో ఉపాధి హామీ పథకం ద్వారా నర్సరీలో తుమ్మ చెట్లు పెట్టి పెంచాలని జంతు సంరక్షణ శాఖ, గ్రామపంచాయతీ కమిటీ నూతనంగా ఏర్పాటు చేశారు. వారికి మా సమస్యలను వివరించి పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు కర్రే రాములు, మోటె అంజయ్య, గుళ్ళేని మల్లయ్య, కర్రె బీరప్ప, జెట్ట వెంకటయ్య, కర్రె పుల్లల సిద్ధులు, మంగ ఐలయ్య, వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, కురుమ సంఘం అధ్యక్షులు మోటే శేఖర్, బీసీ సంఘం నాయకులు కర్రె మధు, పండు, గుళ్ళేని సిద్ధులు, సుబ్బు, కర్రె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 79 || శుక్రవారం ఆగస్టు, 7, 2026 ||



# యాదాద్రి భువనగిరి

# మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాం

**- మున్సిపల్ ఛైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, ఆగస్టు 6( వార్తా వేదిక సూర్య )** మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 10 వార్డు లో అభివృద్ధి నిర్మాణ పనులకు ఆమె వార్డు కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ గోశిక వినయ్‌కుమార్, మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, కౌన్సిలర్ దేప రమ్యరాజు, మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, దీప రాజు, 10 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసచారి, ఎస్సీ సెల్ నాయకులు చింతల మహేందర్, పూసుకూరి మహేష్, సుర్వి బాలరాజు గౌడ్, మునగాల వంశీ, పాపం జనార్ధన్, మున్సిపల్ సిబ్బంది సంతోష్ ప్రజలు పాల్గొన్నారు.



# హైకోర్టు స్టే అమలు చేయాలి

**- దేవస్థానం ఈవోకు వెంకటేష్ వినతి...**



**యాదగిరిగుట్ట ఆగస్టు 6 (వార్త వేదిక సూర్య) :** తెలంగాణ హైకోర్టు జారీ చేసిన స్టే ఉత్తర్వులను అమలు చేసి, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వర్తక సంఘం పేరుతో కొనసాగుతున్న దుకాణాలను నిలిపివేయాలని కోరుతూ అన్నల్దాస్ వెంకటేష్ దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) భవాని శంకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవస్థానం లేఖ నెం. 05/1641/2023 ప్రకారం 2026 జూలై 9న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో డబ్ల్యూపీ నెం. 24140/2026 దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్న నేపథ్యంలో వర్తక సంఘం పేరుతో కొనసాగుతున్న దుకాణాల్లో వ్యాపార కార్యకలాపాలను వెంటనే నిలిపివేసి, న్యాయస్థానం ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఈవోను కోరారు. న్యాయస్థాన ఉత్తర్వులను పాటిస్తూ దేవస్థానం అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

**భువనగిరి టౌన్ ఆగస్టు 6,వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె, యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కుంభం యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా డ్రోన్ స్క్రీన్ ద్వారా కీర్తి రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు కుంభం కీర్తి రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్. మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్. మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్. మున్సిపల్ కౌన్సిలర్లు. కోఆప్షన్ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుంభం యువసేన సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.



# ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ శాఖ నివాళులు

**భువనగిరి టౌన్ ఆగస్టు 6, వార్త వేదిక సూర్య** భువనగిరి బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, కృషి, మార్గదర్శకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్. రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, కౌన్సిలర్ నాగు, సూర్య, పెళ్లి రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత



**యాదగిరిగుట్ట ఆగష్టు 6 (వార్త వేదిక సూర్య) :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తెలంగాణ భవన్‌లోని విగ్రహానికి పూల మాల వేసి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూధనాచారి, మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, సురభి వాణీదేవి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గండ్ర వెంకటరమణ, బానోత్ శంకర్ నాయక్, కోరుకంటి చందర్, మెతుకు ఆనంద్, బిగాల గణేష్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు...



# ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి



**వలిగొండ, ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య) :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క ఉద్యమకారుడు ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం సీనియర్ నాయకులు చిలుగూరి సత్తిరెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, బొడిగెసుదర్శన్,కన్నె కంటి శ్రీనివాసచారి, ఐటి పాముల పుష్ప, కొండూరు సత్తయ్య, దండ మల్లికార్జున్, పల్లెర్ల రామచందర్, ఉక్కుర్తి యాదగిరి, పారుపల్లి నరసింహ, వనం హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అరూర్ గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**వలిగొండ , ఆగస్టు 6 (వార్తా వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో ఈరోజు యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు .యూత్ అధ్యక్షుడిగా ఎర్ర సాయి గౌడ్, ఉపాధ్యక్షులు పాక మహేష్ యాదవ్,జీనుకల మచ్చగిరి యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మణిరాజ్ గౌడ్,జనరల్ సెక్రటరీ కొప్పుల మధు గౌడ్,జాయింట్ సెక్రటరీ బుర్ర శివ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీకర్ యాదవ్,కోశాధికారి చాడ రవి,వెంపటి శరత్,కార్యవర్గం సభ్యులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాక అధ్యక్షుడు బుర్ర నరసింహ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారి మహిపాల్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ గొడ్డేటి సత్యం యాదవ్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆవుల స్వామి,మత్స్యగిరి గుట్ట ధర్మకర్త దామెర అనంత చారి,వార్డు మెంబర్లు రేఖ మచ్చగిరి,వేముల అనిల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి సేవలో సినీ నటుడు శ్రీకాంత్



**యాదగిరిగుట్ట ఆగష్టు 6 (వార్త వేదిక సూర్య) :** సినీ నటుడు శ్రీకాంత్ గురువారం రోజు శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. దర్శన అనంతరం వేద పండితులు వేదశీర్వచనం చేశారు. ఆలయ ఈఓ భవాని శంకర్, స్వామి వారి చిత్రపటం మరియు లడ్డు ప్రసాదం అందజేశారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**